**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
**తేదీ : 05 జూన్, 2018.**

## మున్సిపల్ కార్మికులపై నిర్బంధానికి ఖండన

తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులపై అనంతపురంలో జరిగిన లాఠీ ఛార్జీ, రాష్ట్ర వ్యాపితంగా జరిగిన అక్రమ అరెస్టులను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచుతూ ప్రభుత్వం 151 జి.వో విడుదల చేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అమలుకు నోచుకోలేదు. అలాగే ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లించాలని, స్కూలు స్వీపర్లను ఫుల్‌టైమ్ వర్కర్లుగా గుర్తించి జీతాలు పెంచాలని రాష్ట్రవ్యాపితంగా మున్సిపల్ కార్మికులు నేడు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వాటిని అమలు చేయాలని అడిగిన కార్మికులపై పోలీసులు నిర్బంధం ప్రయోగించడం దుర్మార్గం. అనంతపురంలో పోలీసులు కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూ జరిపిన లాఠీచార్జీ ఫలితంగా కొందరు కార్మికులు స్పృహ కోల్పోగా ముగ్గురు మహిళా కార్మికులకు తీవ్ర గాయాలై ఆసుపత్రిపాలయ్యారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది.

ప్రభుత్వం వెంటనే అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని, జి.వో.151 అమలుతోపాటు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి